పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# ములుమూడి బ్రిడ్జి పనులను పరిశీలించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి





నెల్లూరు పెన్ పవర్ మార్చి 20 నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ములుమూడి గ్రామంలో 42.50 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న ములుమూడి కలుజు మీద బ్రిడ్జి పనులను పరిశీలించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.ములుమూడి కలుజు మీద బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తాం.టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారథ్యంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతోంది. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంఛార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, గ్రామ సర్పంచ్ కుండా కరుణాకర్, మండల కో ఆప్షన్ మెంబర్ మీరామోహిద్దీన్, నీటి సంఘం అధ్యక్షుడు అట్ల నరసయ్య, టీడీపీ నాయకులు పులి రాంగోపాల్, సోడెం భాస్కర్, దబ్బుగుంట శ్రీనివాసులు, అబ్దుల్లా, పరుచూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి శ్రీకాళహస్తిలో ఘన స్వాగతం





శ్రీకాళహస్తి,పెన్ పవర్,మార్చి,20 : వాయులింగేశ్వరుడిగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనం కోసం శ్రీకాళహస్తికి విచ్చేసిన కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ ఆయనకు హార్దిక స్వాగతం పలికారు. అలాగే, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ అక్కడికి విచ్చేసిన పలువురు ఎన్డీయే కూటమి నాయకులను కేంద్ర మంత్రికి పరిచయం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి ని ఆత్మీయంగా ఆహ్వానించారు.

# వైభవంగా పోలేరమ్మ గ్రామోత్సవం





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మార్చి 20. బుచ్చిరెడ్డి పాలెం సమీపంలోని కనిగిరి రిజర్వాయర్ వద్ద కొలువై ఉన్న పోలేరమ్మ ఉత్సవం కర్నూలు పండుగ సాగింది నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించే శుక్రవారం గ్రామోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవాల్లో అనాదిగా వచ్చే గంగ పెట్టెలు వీరతాళ్ళతో భక్తులు పురవీధుల్లో విన్యాసాలు నిర్వహించారు ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ భక్తులు ఆరుతలతో అమ్మవారిని పూజించడం విశేషం ముంబై రోడ్డు నుంచి చెన్నూరు రోడ్డు మీదుగా సాగిన ఈ ఉత్సవం కోసం భక్తులు గంటల తరబడి ఎదురుచూపులు చూశారు గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ ఉత్సవం వైభవపేతంగా నిర్వహించడం జరుగుతుంది.

# నెల్లూరులో గిరిజన సంక్షేమంపై సమీక్ష సమావేశం -- నేషనల్ కమిషన్ ఛైర్పర్సన్‌కు ఘన స్వాగతం




శ్రీకాళహస్తి ,పెన్ పవర్, మార్చి ,20 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ హాల్‌లో గురువారం సాయంత్రం గిరిజన సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ గౌరవ ఛైర్పర్సన్ శ్రీ అంతర్ సింగ్ ఆర్యా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించారు. సమావేశంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. అధికారులు గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాల పురోగతిని వివరించగా, ఛైర్పర్సన్ అంతర్ సింగ్ ఆర్యా వాటి అమలులో మరింత పారదర్శకత, సమర్థత పెంపు కోసం సూచనలు చేశారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా దావత్-ఏ-ఇఫ్తార్ విందు బృందమ్మ ఆత్మీయతకు ముగ్ధులైన ముస్లిం సోదరులు







శ్రీకాళహస్తి , పెన్ పవర్ , మార్చి ,20 : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "దావత్–ఏ–ఇఫ్తార్" విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదర సోదరీమణులకు, మత పెద్దలకు బృందమ్మ స్వయంగా వడ్డించి ఆప్యాయంగా పలకరించడం అందరినీ ఆకట్టుకుంది. ఆమె చూపిన వినయం, స్నేహభావం కార్యక్రమానికి ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకొచ్చాయి. ఈ సందర్భంగా బృందమ్మ మాట్లాడుతూ రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్షలను కట్టుదిట్టంగా పాటిస్తున్న ముస్లిం సోదరుల భక్తి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఇలాంటి పవిత్ర సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తమకు ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సేవలను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, ముస్లిం సోదరులకు అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. షాదీ మహల్ అభివృద్ధి, నమాజ్ కోసం విస్తృత స్థలం ఏర్పాటు, భవిష్యత్తులో ఉర్దూ పాఠశాల స్థాపన వంటి కార్యక్రమాలు ఆయన కుటుంబం సమాజ సేవకు నిదర్శనమని పేర్కొన్నారు. తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రారంభించిన అభివృద్ధి పనులను సుధీర్ రెడ్డి మరింత ముందుకు తీసుకెళ్తూ, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న నాయకుడిగా ఎదుగుతున్నారని ప్రశంసించారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో విజిలెన్స్ దాడులు -- ప్రైవేట్ దుకాణంలో భారీగా సిలిండర్ల స్వాధీనం, కఠిన చర్యలకు సిద్ధం అధికారులు





శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,మార్చ్ ,20 : శ్రీకాళహస్తి పట్టణంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న ఒక ప్రైవేట్ దుకాణంపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు అక్కడ అక్రమంగా భారీ సంఖ్యలో గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉంచినట్టు గుర్తించారు. సంబంధిత అనుమతులు లేకుండా సిలిండర్లను నిల్వ ఉంచడం, వాటిని అనధికారికంగా విక్రయించే అవకాశం ఉందని అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే అక్కడ ఉన్న సిలిండర్లను లెక్కించి, అవసరమైన వివరాలను సేకరించారు. ఈ ఘటనపై దుకాణ యజమానిని ప్రశ్నించిన అధికారులు, చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.

ఇలాంటి తనిఖీలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు.

# శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జమాతే ఇస్లామీ హింద్





శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి, 20 : తెలుగువారి నూతన సంవత్సరమైన ఉగాది పండుగ సందర్భంగా జమాతే ఇస్లామీ హింద్ సంస్థ మతసామరస్యానికి ప్రతీకగా మరోసారి తన సంప్రదాయాన్ని కొనసాగించింది. "శ్రీ పరాభవ" నామ సంవత్సర ఉగాది సందర్భంగా నగరంలోని ప్రముఖులు, మేధావులకు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగ్ కార్డులను అందజేసినట్లు సంస్థ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అమీర్ బాష ఒక ప్రకటనలో తెలిపారు. గత డెబ్బై ఐదు సంవత్సరాలుగా జమాతే ఇస్లామీ హింద్ సంస్థ ఉగాది పండుగను అన్ని వర్గాల ప్రజలతో కలసి జరుపుకుంటూ, మతసామరస్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఉగాది శుభాకాంక్షలను అందజేయడం ద్వారా భిన్న మతాల మధ్య ఐక్యతను చాటిచెప్పామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మేధావులు స్పందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. మత భేదాలను పక్కనపెట్టి సమాజంలో శాంతి, ఐక్యత నెలకొల్పేందుకు ఇలాంటి చర్యలు అవసరమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జొన్నయగుంట గిరిజన కాలనీలో ఘనంగా అన్నదానం

## ఎస్ ఎస్ ఎస్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 305వ సేవా కార్యక్రమం



కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చ్ 20 కావలి పట్టణ సమీపంలోని జొన్నయగుంట గిరిజన కాలనీలో 'ఎస్ ఎస్ ఎస్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 150 మందికి పైగా స్థానిక గిరిజనులకు ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ సోము శ్రీనివాసులు రెడ్డి స్వయంగా భోజనాలను వడ్డించారు. ఈ విందులో అన్నం, బిర్యానీ, చికెన్ కర్రీ, సాంబారు, పప్పు తాలింపు, పెరుగు, చట్నీ మరియు రసంతో కూడిన నాణ్యమైన భోజనాన్ని గిరిజనులకు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ సోము శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా తమ ట్రస్ట్ ద్వారా నిరంతరాయంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేడు నిర్వహించిన అన్నదానం తమ ట్రస్ట్ ద్వారా చేపట్టిన 305వ కార్యక్రమం కావడం విశేషమని పేర్కొన్నారు. కేవలం అన్నదానమే కాకుండా, పేద విద్యార్థులకు విద్యా సహాయం, వైద్య శిబిరాలు వంటి పలు సేవా కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేశామని గుర్తుచేశారు. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ చేపడుతున్నామని, అత్యవసర సమయాల్లో రక్తదాన శిబిరాలు కూడా నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ఆపన్నులను ఆదుకుంటామని శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు.

# మత్స్యకారుల జీవితాలతో చంద్రబాబు, లోకేష్ చెలగాటమాడుతున్నారు

**జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ప్రైవేట్ పరం చేస్తే పోరాటాలకు సిద్ధం**

**వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి, కావలి నియోజకవర్గ ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు**







కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చ్ 20 మత్స్యకారులపై చంద్రబాబు, లోకేష్ కక్ష కట్టి వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని, మత్స్యకారుల కళ అయిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ప్రైవేట్ పరం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని వైయస్సార్సీపి తరఫున పోరాటం చేస్తామని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కావలి నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం కావలిలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చలో జువ్వలదిన్నె కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో పాటు మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీగా వందలాది కార్లు, మోటార్ సైకిళ్లతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కు బయలుదేరారు. ఈ కార్యక్రమానికి ఆటంకం కలిగించేందుకు దాదాపు నాలుగు చోట్ల పోలీసులు భారీకేడ్లు ఏర్పాటు చేసి వెళ్ళనీయకుండా అడ్డుకున్నారు. చివరకు స్థానిక మత్స్యకారులు, నాయకులు కార్యకర్తలు నినాదాలు చేయడంతో కొంతమందిని మాత్రమే అనుమతించారు. కాకాని గోవర్ధన్ రెడ్డి, ప్రతాప్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి లు పోలీసులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఫిషింగ్ హార్బర్ ను సందర్శించడానికి వెళ్తుంటే అడ్డుకోవటం ఏమిటని ప్రభుత్వ తీరుపై, పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఫిషింగ్ హార్బర్ ను సందర్శించి మీడియాతో మాట్లాడారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 25 వేల మత్స్యకార కుటుంబాలకు ఉపయోగపడేలా జువ్వల దీన్నే ఫిషింగ్ హార్బర్ ను 77 ఎకరాల్లో, 289 కోట్లతో నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అలాగే జగన్ హయాంలో 1500 కోట్ల రూపాయలతో నూతన హార్బర్ నిర్మాణాలు జరిగినట్లు గుర్తు చేశారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రధాని చేతుల మీదుగా వర్చువల్ విధానంలో ప్రారంభించడం జరిగిందన్నారు. అలాంటి ఫిషింగ్ హార్బర్ ను సాగర్ డిఫెన్స్ కంపెనీకి కట్టబెడితే మత్స్యకారుల జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. ఆ కంపెనీ మత్స్యకారులను అనుమతించే ప్రసక్తి కూడా ఉండదన్నారు. అందుకే మత్స్యకారుల హక్కు అయినా ఫిషింగ్ హార్బర్ ను ప్రైవేట్ పరం చేయకుండా వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందన్నారు. జువ్వలదిన్నె హార్బర్ నిర్మించిన జగన్ శిలాఫలకాన్ని బద్దలు కొట్టి, ఇటీవల లోకేష్ వేసిన శిలాఫలకానికి పోలీసులు కాపలా కాయడం కూటమి ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం అన్నారు. జగన్ శిలాఫలకాన్ని పగలగొట్టగలరు కానీ, ప్రజల హృదయాల్లో ఆయన స్థానాన్ని తొలగించలేరని అన్నారు. జువ్వల దీన్నే ఫిషింగ్ హార్బర్ విషయంలో మత్స్యకారులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తోడుగా నిలుస్తుందని, వారి కుటుంబాలకు ప్రతి ఒక్కరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చలో జువ్వల దీన్నే కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన మత్స్యకారులకు, వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ప్రజలకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు -

## - సౌభ్రాతృత్వం, శాంతి సందేశం వెల్లివిరిసిన సందర్భం

శ్రీకాళహస్తి,పెన్ పవర్,మార్చి, 20 : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులకు, మా అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు నా హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు. పవిత్రమైన రంజాన్ మాసం అనేది ఆత్మశుద్ధి, నియమ నిష్టలు, సహనం, దయాగుణం, సమానత్వం వంటి మహత్తర విలువలను మనకు బోధించే దైవిక కాలం. ఈ పవిత్ర మాసంలో మీరు భక్తిశ్రద్ధలతో అల్లాహ్‌ను స్మరిస్తూ, కఠోర ఉపవాస దీక్షలు పాటించడం నిజంగా అభినందనీయం. మీరు ఆచరించిన ఈ పవిత్ర ఉపవాసాలన్నిటికీ అల్లాహ్ కరుణాకటాక్షాలు మీపై, మీ కుటుంబాలపై ఎల్లప్పుడూ ప్రసరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ ప్రార్థనలు ఫలించి, మీ కుటుంబాలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ పరమాత్మను ప్రార్థిస్తున్నాను. రంజాన్ మాసం అనేది ప్రేమ, పంచుకోవడం, పరస్పర గౌరవం, సోదరభావాన్ని పెంపొందించే పవిత్ర సమయం. ఈ పవిత్రతను మన జీవితాల్లో ఎల్లప్పుడూ నిలబెట్టుకుంటూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని మరింతగా పెంపొందిద్దాం. మీరు ఈ పవిత్ర మాసాన్ని ఎంత భక్తి భావంతో, ఆనందంగా గడిపారో, అలాంటి ఆనందం, శాంతి మీ జీవితాల్లో ఎల్లప్పుడూ నెలకొని ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.



# ఘనంగా డేగ రవి రాఘవేంద్ర జన్మదిన వేడుకలు





గూడూరు, పెన్ పవర్, మార్చి,20: ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు డేగ రవి రాఘవేంద్ర జన్మదిన వేడుకలు గూడూరులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బనిగిసాహెబ్ పేట సెంటర్‌లో అభిమానులు భారీ క్రేన్‌తో గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. పట్టణంలో భాణాసంచా పేల్చి సంబరాలు జరిపారు. అరుంధతీయ వాడల్లో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రి మెటర్నిటీ వార్డు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి అభిమానులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రవి రాఘవేంద్ర మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పందిటి సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు, డిఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు ప్రభుదాస్, ఎంఈఎఫ్ నాయకులు తోళ్ల నారాయణ, చింతకుంట మస్తానయ్య, పార్థసారథి, గుంటూరు దయాసాగర్, యునైటెడ్ ఫోరం విద్యార్థి విభాగం అధ్యక్షులు ఉద్దాల మణి, అయ్యప్ప మురళి తదితరులు పాల్గొన్నారు.

# "స్విమ్స్ కార్మికుల సమస్యలపై యాజమాన్యం మూగనాటకం..."

## "22 రోజులుగా రిలే నిరాహార దీక్షలు -- ఉధృతమవుతున్న కార్మికుల తిరుగుబాటు"



తిరుపతి/పెన్ పవర్/మార్చి 20 తిరుపతి స్విమ్స్‌లో కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 22వ రోజుకు చేరుకున్నాయి. సమస్యలను పలుమార్లు తెలియజేసినా యాజమాన్యం స్పందించకపోవడంతో కార్మికులు నిరసన కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో మాట్లాడిన సిఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇంతకాలంగా దీక్షలు కొనసాగుతున్నా స్పందన లేకపోవడం సరైంది కాదన్నారు. కార్మికులు ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కార్మిక శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా లేబర్ అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని తెలిపారు. చర్చల పేరుతో వాయిదాలు వేయడం వల్ల సమస్యలు మరింత ఆలస్యం అవుతున్నాయని చెప్పారు. సుమారు 800 మంది కార్మిక కుటుంబాలు ఈ సమస్యల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. వెంటనే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కార్మికులు కోరుతున్నారు. సిఐటీయూ పిలుపు మేరకు రేపు జిల్లాలోని 36 మండలాలలో స్విమ్స్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా తిరుమలకు వస్తున్న నేపథ్యంలో అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటీయూ నాయకులు కే. వేణుగోపాల్ మాట్లాడుతూ, యాజమాన్యం కాలయాపన చేసినా కార్మికుల పోరాటం ఆగదన్నారు. సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు నిరాహార దీక్షలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సూరి, మారి ముత్తు, కోటయ్య, రాజా, బాలకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చివోలులో శ్రీ సీతారామ స్వామి ఆలయ మహా కుంభాభిషేకం ఘనంగా -- భక్తులకు ఆహ్వానం



శ్రీకాళహస్తి రూరల్ , పెన్ పవర్ ,మార్చి ,20 : శ్రీకాళహస్తి మండలంలోని ముచ్చివోలు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ సీతారామ స్వామి వారి దివ్య దేవాలయం మహా కుంభాభిషేక కార్యక్రమాలు ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీరామ సేవా సమితి మరియు ముచ్చివోలు హరేరామ భజన బృందం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా మార్చి 23న భగవత్ ప్రార్థన, అనుజ్ఞ, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధన పూజ, పంచగవ్యారాధన, ఋత్విక్ వరణం, అంకురార్పణం, అగ్ని ప్రతిష్ఠ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మార్చి 24న విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అగ్ని ప్రణయనం, కుంభారాధన, హోమాలు జరగనున్నాయి. ముఖ్య కార్యక్రమమైన మహా కుంభాభిషేకం మార్చి 25న ఉదయం 9.48 గంటల నుంచి 9.52 గంటల మధ్య శుభముహూర్తంలో నిర్వహించబడనుంది. అనంతరం మహా పూర్ణాహుతి, యంత్రస్థాపన, బింబస్థాపన, విమాన కుంభాభిషేక సంప్రోక్షణ, స్వామి దర్శనం, గో దర్శనం, కన్యా దర్శనం తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అదే రోజు శ్రీ సీతారామ కళ్యాణం కూడా వైభవంగా నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవాదాయ శాఖ సహకారంతో నిర్మించిన ఈ ఆలయం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రముగా నిలుస్తుందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఈ మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపాకటాక్షాలను పొందాలని శ్రీరామ సేవా సమితి, హరేరామ భజన బృందం, గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# బాబు హామీ నిజం: జాబ్ క్యాలెండర్‌తో యువతలో జోష్



శ్రీకాళహస్తి , పెన్ పవర్, మార్చి, 20 : రాష్ట్ర యువతకు ఉద్యోగ అవకాశాలపై నూతన ఆశలను నింపుతూ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌పై స్థానికంగా ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. "బాబు వచ్చారు -- జాబులు తెచ్చారు" అనే నినాదంతో యువత సంబరాలు చేసుకుంటున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా. జి. దశరథాచారి మరియు బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న యువతకు సరైన సమయంలో జాబ్ క్యాలెండర్ విడుదల కావడం ఊరటనిచ్చిందన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చుతూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వారు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని 18వ వార్డు పూసల వీధిలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో హామీలను అమలు చేయలేదని ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ఉగాది సందర్భంగా విడుదలైన జాబ్ క్యాలెండర్‌లో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు మే 15 నుండి అక్టోబర్ 15 వరకు విడుదల కానున్నాయని తెలిపారు. ఉద్యోగార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 21 నెలల్లోనే ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో 6 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిందని, పెట్టుబడులు మరియు పరిశ్రమల స్థాపనతో భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖుబా మస్జిద్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ తోఫా కిట్ల పంపిణీ





గూడూరు, మార్చి 20: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖుబా మస్జిద్ యూత్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం స్థానిక ఖుబా మస్జిద్ పరిసరాల్లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు కూడా రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కిట్లలో బియ్యం, పప్పులు, నూనె, చక్కెర తదితర నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అలీమ్, తహీర్, సిమాల్, అబ్బాస్, బాబు, నసీర్, మాజ్, మున్నా, సల్మాన్, గౌస్ పాల్గొన్నారు.

# ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ -- నిరుద్యోగ యువతకు భరోసా: ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



గూడూరు, పెన్ పవర్, మార్చి,20: రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సాధ్యమని ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్ అన్నారు. ఉగాది సందర్భంగా మంత్రి నారా లోకేష్ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ పై క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఇది ఉగాది కానుకగా అభివర్ణించారు. ఎన్నికల సమయంలోనే లోకేష్ నిరుద్యోగుల సమస్యలను గుర్తించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రణాళికాబద్ధంగా ఉద్యోగాలు కల్పిస్తున్నారని తెలిపారు. గత 20 నెలల్లో లక్షలాది ఉద్యోగాలు కల్పించడమే కాకుండా, భారీ పెట్టుబడులతో మరిన్ని అవకాశాలు సృష్టిస్తున్నారని చెప్పారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేయడం, మరోసారి డీఎస్సీతో పాటు జూనియర్ లెక్చరర్, యూనివర్సిటీ అధ్యాపకులు, గ్రూప్-1, గ్రూప్-2 మరియు పోలీస్ ఉద్యోగాల భర్తీ చేపడుతున్నట్లు వెల్లడించారు. నియామకాల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర యువతకు ఉద్యోగాలపై నమ్మకం పెరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది... ఏపీ సి హెచ్ ఆర్ పి యఫ్ రాష్ట్ర అధ్యక్షులు




దగదర్తి పెన్ పవర్, మార్చి, 20: దగదర్తి మండలం నేషనల్ హైవే ఇండస్ట్రియల్ ఏరియా సున్నపుబట్టి సెంటర్లో ఉన్న రాష్ట్ర ద్వితీయ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు ఉదయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను తెలుసుకోవాలని సూచించారు ఫోరం లీడర్స్ అధికారులను సమన్వయం చేసుకుంటూ వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు కార్యక్రమాల్లో కల్తీ ఆహార పదార్థాలు, ప్లాస్టిక్ నిషేధం,అధిక ధరలు, నాణ్యత కలిగిన వస్తువులు, సేవా లోపం,వినియోగదారుల న్యాయస్థానంలో కేసులు ఆన్లైన్ లో నమోదు, తదితర అంశాలపై,చట్టాలను తెలియజేయాలని కోరారు అధికారులు ఫోరం సభ్యులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకట క్రిష్ణ జిల్లా వైస్ చైర్మన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# నూతన దంపతులకు ఆశీర్వదించిన వీరి చలపతిరావు



నెల్లూరు రూరల్ కోవూరు పెన్ పవర్, మార్చి, 20: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలోని డి జి పి కళ్యాణ మండపంలో జరిగిన నాదెండ్ల హజరత్ చౌదరి హరిత కుమారుడైన వంశీ కిరణ్ –ప్రణిత వివాహ వేడుకకు హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరి.చలపతిరావు నూతన వధూవరులను ఆశీర్వదించి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం ఆనందంగా ఐశ్వర్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎండి కరీముల్లా మేడా సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



నెల్లూరు రూరల్ పెన్ పవర్, మార్చి, 20: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు క్షేమాన్ని, ఆయురారోగ్యాలను అల్లాహ్ ప్రసాదించాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గ ఆకాంక్షించారు. శనివారం రంజాన్ సందర్భంగా నెల్లూరు జిల్లా ముస్లిం సోదర సోదరీమణులకు, ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలు, క్షమ, దాన ధర్మాలను ఆచరించి అల్లా ఆసీసులు అందుకున్నారని చెప్పారు.




# శతాధిక వృద్ధుడు, స్వాతంత్ర సమరయోధుడు టిసి రాజన్ కన్నుమూత





పలమనేరు (చిత్తూరు) : పెన్ పవర్, మార్చి, 20: చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శతాధిక వృద్ధుడు స్వాతంత్ర సమరయోధుడు ఠాణేదార్ చిన్న రాజన్ (106) శుక్రవారం ఉదయం బెంగుళూరులో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బెంగళూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 1967లో స్వతంత్ర పార్టీ తరపున పలమనేరు నుంచి ఎమ్మెల్యే గా విజయం సాధించారు. నిస్వార్థ స్వాతంత్ర్య సమరయోధుడిగా గుర్తింపు పొందారు. ఆస్తులు, సొంత ఇల్లు లేకుండా నిరాడంబరంగా జీవించారు. ప్రభుత్వ పింఛన్ తోనే సాధారణ వ్యక్తిగత జీవనం సాగిస్తూ ఉన్నారు. 2022 లో కేంద్ర ప్రభుత్వం "ఆజాదిక అమృత మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా ఠాణేదార్‌ను ఘనంగా సన్మానించారు.

# డిపో మేనేజర్ వేధింపులతో.. కార్మికుడు ఆత్మహత్యాయత్నం



రాజంపేట (కడప) : పెన్ పవర్, మార్చి, 20: కడప జిల్లా రాజంపేట అన్నమయ్య డిపోలో పనిచేస్తున్న కార్మికులపై డిపో మేనేజర్ వేధింపులు రోజురోజుకు అధికమవుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు నిదర్శనమే గ్యారేజీలో పనిచేస్తున్న ఎస్.వి.ఎస్ ప్రకాష్ ను గత కొన్ని రోజుల నుండి డిపో మేనేజర్ వేధించడంతో శుక్రవారం మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు కార్మికులు ఆరోపిస్తున్నారు. వెంటనే కార్మికులు ప్రకాష్ ను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం డిపోలో పనిచేస్తున్న కార్మికులకు తెలిసిన వెంటనే యూనియన్లకు అతీతంగా ప్రభుత్వ ఆసుపత్రికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి బీ.సీ శేఖర్ పాత్రికేయులతో మాట్లాడుతూ .... డిపో మేనేజర్ వేధింపులు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయన్నారు. వేధింపులు భరించలేక గతంలో ఆర్టీసీ డ్రైవర్ కూడా చనిపోవడం జరిగిందన్నారు. స్రీ శక్తి విజయం కోసం కార్మికులు అహర్నిశలు కృషి చేస్తూ ముఖ్యమంత్రి నుంచి సైతం ప్రశంసలు అందుకుంటుంటే డిపో మేనేజర్ మాత్రం కార్మికులను వేధించడం మానుకోలేదన్నారు. కార్మికుల సమస్యల పట్ల పలుమార్లు మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు డిపో మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అకాలవర్షం..అరటిరైతుకుకష్టం

కాశినాయన పెన్ పవర్, మార్చి, 20:మండలంలో రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు గాలి వాన బీభత్సానికి అరటి పంట ధ్వంసమైంది. మండలంలో దాదాపు 3200 ఎకరాలు అరటి సాగు చేశారు. అందులో దాదాపు 400 ఎకరాలు బుధవారం కురిసిన వర్షానికి నష్టపోయినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. సావిశెట్టి పల్లె, వడ్డమాను గ్రామాల్లో రైతులు దాదాపు 110 ఎకరాలు నష్టపోయారని, ఇటుకలపాడు 100 ఎకరాలు ,ఆకుల నారాయణపల్లె, గంగనపల్లెల్లో 90 ఎకరాలు. మూలపల్లెలో 15 ఎకరాలు, కొనరాజుపల్లెలో 70 ఎక రాలు నష్టపోయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. రెండు రోజుల్లో సర్వే చేసి పొలాల దగ్గరికి వెళ్లి ఎంత నష్టపోయిన విషయం పూర్తి సమాచారం ఇస్తామన్నారు. దాదాపు రైతులు రూ.4 కోట్లకుపైగానే నష్టపోయినట్లు రైతులు వాపోతున్నారు. పిడుగుపాటుకు రైతు మృతి కాశి నాయన : మండల పరిధిలోని వడ్డమాను పంచాయతీకి చెందిన చిన్నాయపల్లి గుర్రాల నారాయణరెడ్డి(55) రైతు బుధవారం రాత్రి పిడుగుపాటుకు గురై మృతి చెందాడు మృతుడు నారాయణరెడ్డి విత్తనాల కోసమని మటిక అనే పంటను కోసి ఎండబెట్టాడు. అకస్మాతుగా ఉరుములు, మెరుపులు రావడంతో వర్షం వస్తుందనే భయంతో ఆ కోసిన మటిక పంటకు పట్టను కప్పేందుకు బయలు దేరాడు. మార్గమధ్యానికి రాగానే పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వద్ద ఉన్న సెల్‌ఫోన్ కూడా పూర్తిగా పేలిపోయింది.

# తిమ్మినాయుడుపాలెంలో బాల్యవివాహం...?



తిరుపతి క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, మార్చి 20. తిరుపతి రూరల్ పరిధిలోని తిమ్మి నాయుడుపాలెం గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారంతో అలిపిరి పోలీసులు స్పందించారు, తల్లిదండ్రులు లేని అత్త సంరక్షణలో పెరిగిన బాలికకు బాల్య వివాహం జరిపిస్తున్నారని అలిపిరి పోలీసులకు 112 కాల్ ద్వారా సమాచారం అందింది. విషయం తెలుసుకున్న పోలీసులు వివాహం జరుగుతున్న ప్రదేశం లోకి చేరుకునే లోపు వివాహ తతంగం పూర్తయింది. అయితే పోలీసులు బాలికకు సంబంధించిన ఆధార్ కార్డును చూపించాలంటూ బాలిక అత్త అయినా కనక అనే మహిళను ప్రశ్నించారు. బాలికకు సంబంధించి ఆధార్ కార్డు చూపించకపోవడంతో బాలికను అదుపులోకి తీసుకొని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులకు అప్పగించారు. బాలిక వయసును నిర్ధారించేందుకు వైద్యులు సంప్రదించేందుకు ప్రయత్నాలు జరుపుకున్నారు. ఎముకల వైద్యుల నిపుణుల ద్వారా బాలిక వయసు నిర్ధారించి తరువాతే చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే మైనర్ బాలిక అని రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.

# రెండు గడ్డివాములు దగ్ధం -- రూ.లక్ష నష్టం



పుట్లూరు (చిత్తూరు) : పెన్ పవర్, మార్చి, 20: పుట్లూరు మండల పరిధిలోని నారాయణ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డికి చెందిన రెండు గడ్డివాములకు గురువారం గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టడంతో మొత్తం రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయని దీంతో లక్ష రూపాయలు వరకు నష్టం వాటిల్లిందని రైతు రామిరెడ్డి శుక్రవారం తెలిపారు. వెంటనే ఫైర్ ఇంజన్ ఇబ్బందికి ఫోన్ చేశామని, ఫైర్ ఇంజన్ సిబ్బంది వచ్చేలోపే మొత్తం కాలిపోయిందని రైతు వివరించారు. బుధవారం కూడా గుర్తుతెలియని దుండగులు వచ్చి గడ్డి వాముల బయట నిప్పు పెట్టడంతో ఫైర్ ఇంజన్ సిబ్బంది సాయంతో మంటలు ఆర్పి వేశామని, మంటలను అదుపు చేయడంతో బుధవారం ప్రమాదం తప్పిందని అన్నారు. మళ్లీ ఉద్దేశపూర్వకంగానే గురువారం గడ్డివాములకు అగ్గి పెట్టడం వలన మొత్తం కాలిపోయాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందించాలని కోరారు.

# ఘనంగా ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ జన్మదిన వేడుకలు

నాయకత్వం అంటే తన దారి తాను చూసుకోవడం కాదని, పదిమందికి దారి చూపే వాడే నిజమైన నాయకుడు అని పవన్ కళ్యాణ్ ఆలోచనలను ఆదర్శంగా ముందుకు సాగుతున్న మా ప్రియతమ నాయకులు, మా పెద్దాయన, మా గురూజీ వేములపాటి అజయ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు కిషోర్ గునుకుల -జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విజయలక్ష్మి గునుకుల ఎఎంసి డైరెక్టర్ నెల్లూరు







నెల్లూరు రూరల్ పెన్ పవర్, మార్చి, 20: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతీయ మీడియా ప్రతినిది,క్రమశిక్షణ విభాగం హెడ్,ఎ పి టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గునుకుల కిషోర్ మరియు వారి సతీమణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జనసేన నాయకుడు గునుకుల కిషోర్ మాట్లాడుతూ ఒకరిని విమర్శించడం దూషించడం లేదా ద్వేషాలు పెంచుకోవడం ద్వారా నాయకత్వం సాధ్యం కాదు. నిజమైన నాయకుడు అంటే సమాజానికి సేవ చేస్తూ, పదిమందికి మార్గం చూపే వాడే. అలాంటి ఉన్నతమైన విలువలను నిత్యం మాకు బోధిస్తూ ఆచరణలో చూపిస్తున్న ఆదర్శప్రాయ నాయకులు వేములపాటి అజయ్ సమాజ సేవే మననాయకుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యం అని నిరంతరం మాకు మార్గనిర్దేశం చేస్తూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తూ గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న పార్టీ ప్రతిష్టాత్మకంగా చేసిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లోనూ నెల్లూరు జిల్లాలో పార్టీ కార్యక్రమాల్లోనూ తనవంతుగా 70 శాతం పైచిలుకు బాధ్యతను విజయవంతంగా నిర్వర్తిస్తూ తన నాయకత్వ స్ఫూర్తిని స్పష్టంగా చాటుకున్నారు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నమ్మకంతో అప్పగించిన ఏపీ టిడ్కో చైర్మన్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పేదలకు ఇళ్లు అందించేందుకు నిధులు కేటాయించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతూ కృషి చేస్తున్న అజయ్ రానున్న శ్రీరామనవమి సందర్భంగా లక్షలాది పేదలకు ఉచిత గృహాల కల్పనలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు చిన్నా పెద్ద అందరికీ అందుబాటు లో ఉంటూ మాకు దిశానిర్దేశం చేస్తున్న వేములపాటి అజయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారి నాయకత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ జనసేన కుటుంబ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు జనసైనికులు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని సేవా కార్యక్రమానికి మద్దతు తెలిపిన ఈ కార్యక్రమం జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సేవా స్ఫూర్తిని ప్రతిబింబించింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల,వారి సతీమణి ఎ ఎం సి డైరెక్టర్ విజయలక్ష్మి సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ నెల్లూరు జిల్లా కార్యాలయం

ఇన్చార్జ్ జమీర్ సీనియర్ నాయకులు పప్పు నారాయణ పప్పు సాయిరాం రూరల్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి పట్టణ కార్యదర్శి,మూలపేట శివాలయం కమిటీ మెంబర్ హేమచంద్ర యాదవ్ 2 వ డివిజన్ నాయకులు బాలు పట్టణ సంయుక్త కార్యదర్శి శరవణ 16 వ డివిజన్ నాయకులు నరహరి 7 వ డివిజన్ నాయకులు ప్రసాద్ 48వ డివిజన్ నాయకులు ప్రతాప్ సిటీ నాయకులు కర్రెద్దుల అశోక్ చిత్తూరు బాలాజీ 13 వ డివిజన్ నాయకులు పెనేటి శ్రీకాంత్ 53వ డివిజన్ నాయకులు సురేష్ కిషోర్ సురేంద్ర ప్రవల్లిక,ప్రియాంక పద్మ,లత మోపూరు నందిని హైమావతి భూలక్ష్మీ శీను తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటనలో అప్రమత్తంగా ఉండండి : కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి టౌన్ : పెన్ పవర్, మార్చి, 20: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజులు పాటు తిరుపతి, తిరుమల పర్యటన ఉండడంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులందరూ అప్రమత్తంగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారుల ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించనున్న మార్గాలలో జరుగుతున్న ఏర్పాట్లు, పారిశుద్ధ్య పనులను శుక్రవారం ఉదయం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్చి 20,21 తేదీల్లో ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా తిరుపతి, తిరుమల కు రానున్నారని, ముఖ్యమంత్రి పర్యటన మార్గాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్లపైన ఎటువంటి గుంతలు లేకుండా చూడాలని, డివైడర్ల మధ్యలో మొక్కలు కత్తిరించాలని, రోడ్డు పక్కన మట్టి, విరిగిన చెట్ల కొమ్మలు లేకుండా శుభ్రం చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలిపిరి, జూ పార్కు రోడ్ల పక్కన ఎటువంటి దుకాణాలు పెట్టకుండా చూడాలని తెలిపారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, డిసిపీ దేవి కుమారి, ఏసీపీ లు పార్వతి ప్రియ, మూర్తి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికఅష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

